12-2-2017 ఓంశాంతి మధువనం

# నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణులైన సోదరీ, సోదరులకు మధుర స్మృతి పత్రం

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాలకు అతి అల్లారు ముద్దు పిల్లలు, సదా పరమాత్మ స్నేహంలో ఇమిడి ఉంటూ, తమ ఆనందమయ జీవితం ద్వారా సర్వులకు సంతోషమనే దానాన్ని ఇచ్చేవారు, సదా క్లియర్‌గా మరియు కేర్‌ఫుల్‌గా ఉండే నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కుల భూషణులైన సోదరీ సోదరులకు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర ప్రియస్మృతులతో పాటు మన ప్రియమైన శివ భోళానాథుడైన తండ్రి జయంతి, పిల్లల జయంతి, గీతా జయంతి సందర్భంగా అందరికీ చాలా చాలా హార్థిక అభినందనలు.

తర్వాత సమాచారమేమనగా - మీరందరూ శివ భోళానాథుడైన బాబా యొక్క 80వ త్రిమూర్తి శివ జయంతిని చాలా బాగా వైభవంగా జరుపుతూ ఉండి ఉండవచ్చు! సంతోషాలు నిండిన ఈ పండుగ కూడా అందరిలో ఎంతటి ఉల్లాస-ఉత్సాహాలను నింపుతుంది! ఈ సందర్భంగా అందరూ అలసట లేనివారై బాబాను ప్రత్యక్షము చేసేందుకు, వారి సందేశమును చేర్చేందుకు చాలా మంచి సేవలు చేస్తున్నారు.

మనందరి నయనాలలో, మనసులో, హృదయంలో సదా ఒక్క బాబాయే నిండి ఉంటారు, ఎక్కడ చూసినా బాబానే బాబా. స్మృతి, వృత్తి, దృష్టి అన్నింటిలో ఒక్క బాబానే, ఇతరులెవ్వరూ లేరు. నడుస్తూ-తిరుగుతూ, తింటూ-త్రాగుతూ, సభలో ఉన్నా లేక ఒంటరిగా ఉన్నా, ప్రతి ఒక్కరి మనసులో బాబా ఉన్నారు అన్నదానిని నేను చూస్తున్నాను. బాబా మనల్ని ఎంతటి పూజ్యనీయమూర్తులుగా తయారుచేస్తున్నారు! సమయము మరియు భావన అనుసారంగా మనము ఏ పని చేసినా దానిని బాబా పూర్తి చేయిస్తారు, సహయోగులు కూడా లభిస్తారు. నిశ్చయం యొక్క బలంతో నిశ్చింతులుగా ఉంటారు కనుక అన్నీ మంచిగానే అవుతాయి. బాబా స్మృతి ద్వారా సంగమయుగంలో సంకల్పాలు కూడా సఫలమవుతూ ఉన్నాయి కనుక మన సంకల్పాలకు ఇంకా విలువ పెరుగుతుంది.

బాబా తనవారిగా చేసుకుని సదా కాలము కోసం హర్షితముగా ఉండటము నేర్పించారు కనుక హర్షము లేకపోతే సంతోషము లేదు ఎందుకంటే ఇక్కడ ఉన్నది భగవంతుడు మరియు భాగ్యము - ఈ రెండూ ఈ సమయములో ప్రాప్తించాయి. సత్యత, ప్రేమ, ఆనందము మరియు శక్తులను బాబా ఎలా ఇస్తున్నారంటే, ఇది కూడా భాగ్యము. నువ్వు నా సంతానమే కదా అని బాబా అంటారు. పిల్లలను చూసి బాబా చాలా సంతోషిస్తారు. పిల్లలు బాబాను చూసి డ్యాన్స్ చెయ్యడము మొదలుపెడతారు. మొదట్లో చిన్నగా ఉన్నప్పుడు ఒడిలో కూర్చోబెట్టుకున్నారు, మరల మాలలోని మణిగా తయారుచేసేందుకు దగ్గరకు తీసుకున్నారు. అదే బాబా మళ్ళీ టీచరుగా అయ్యి చదివించటం ప్రారంభించారు, ఈ చదువు చాలా మంచిది, సత్యమైన హృదయమును చూస్తే బాబా సంతోషిస్తారు, ధైర్యము పిల్లలది-సహాయము తండ్రిది. ఇదే మన జీవితము.

బాబా పిల్లలైన మనందరమూ త్రికాలదర్శులము, గడిచిపోయినది మంచిది, గడుస్తూ ఉన్నదీ మంచిదే, గడవబోయేదీ చాలా మంచిది... ఇదైతే పక్కాగా ఉంది కదా! ఎవరికైనా ఏవైనా ప్రశ్నలు ఉన్నాయా? ఎందుకంటే ఫుల్‌స్టాప్ పెట్టడము సులభము, ఎప్పుడూ ఎటువంటి ప్రశ్నలను తలెత్తనివ్వవద్దు, ఒక్కరిలోనే పూర్తి విశ్వాసము ఉన్నట్లయితే ఫుల్‌స్టాప్ పడిపోతుంది. ఎక్కడ ఉన్నా సుఖశాంతులతో ఉంటే ఇంక వేరే ఏ సంగతీ ఉండదు. ఎవరికైతే చాలా సహనశక్తి ఉంటుందో, ఎవరిదగ్గరైతే ఎదుర్కొనే శక్తి, సర్దుకునే శక్తి ఉంటుందో, ఏ విషయములోనూ డీటైల్‌లోకి వెళ్ళరో, క్లుప్తంగా ఏది చెప్పాలో దాన్నే చెప్పటము ఉన్నట్లయితే ఈ జీవితము ఎంత తేలికగా ఉంటుంది! ఆ లైట్‌లో మైట్ ఉంటుంది, శక్తి ఉంటుంది. ఇటువంటి సంస్కారము తయారైనట్లయితే ఈ కలియుగము నుండి మనకు సెలవు లభిస్తుంది అన్నది గ్యారంటీ. మా మధురాతి మధురమైన అక్కయ్యలూ- అన్నయ్యలూ, చెప్పండి, బాబా ప్రతిరోజూ స్వప్నంలో వస్తుంటారు కదా! బాబా ఎంతటి మధురమైనవారు, ఎంతటి ప్రియమైనవారు! ఎంత ప్రేమను ఇచ్చారు. వాటిని మనము పరస్పరములో కూడా దృష్టి ద్వారా ఇచ్చిపుచ్చుకుంటూ, సదా లైట్‌గా ఉంటాము, అందరికీ మైట్‌ను ఇస్తాము, ఇటువంటి అనుభవము ఉంది కదా!

ఇకపోతే మీ అందరి ఆరోగ్యము మంచిగా ఉండి ఉండవచ్చు. మధువనములో అయితే ఎల్లప్పుడూ సేవల వర్షము ఉంటుంది, ఒక గ్రూప్ వెళ్తే మరొక గ్రూప్ వస్తుంది. బాబా మమ్మల్ని కూడా శాంతివనములోని కుటీరములో కూర్చోబెట్టారు. ప్రతి రోజూ సాయంత్రము అందరితో కలుస్తుంటే మనసు సంతోషపడుతుంది. మీరందరూ కూడా సంతోషములో నాట్యం చేస్తూ సంగమయుగపు ఆనందాలను అనుభవం చేసుకుంటున్నారని భావిస్తున్నాము!

అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు

***ఈశ్వరీయ సేవలో బి.కె. జానకి దాది.***

## అవ్యక్త ప్రేరణలు "సంగఠన అనే కోటను దృఢంగా తయారుచెయ్యండి"

1. సంగఠనలో ప్రతి ఒక్కరి సంస్కారాలు రకరకాలుగానే ఉంటాయి కనుక వీరి సంస్కారము మారాలి అన్నదానిని గురించి ఆలోచించకండి. కానీ వారి సంస్కారాల ప్రభావము మనపై ఉండకూడదు, దీనిపై ధ్యానమునుంచండి. సంస్కారాలు రకరకాలుగా ఉన్నాగానీ ఘర్షణ ఉండకూడదు, ఇందుకొరకు నాలెడ్జ్‌ఫుల్‌లుగా అవ్వండి. ఎవరైనా తప్పు చేసినా దానిని పరవశముగా భావించి దయాదృష్టితో పరివర్తన చెయ్యండి, తర్కించకండి.
2. ఎవరైనా తిట్టినా, అవమానించినా మీరు మాత్రం సేంట్(సాధువు)గా అవ్వండి. నమ్రతా కవచాన్ని ధరించి ఉండండి. ఎవరైనా మిమ్మల్ని ఎదుర్కొన్నా మీరు స్నేహమనే నీటిని పోస్తూ ఉండండి, దీని వలన అగ్ని రగుల్కోదు.
3. ప్రతి ఆత్మ పట్ల శుభభావనను ఉంచండి, శుభ భావన తప్పకుండా సఫలతను ఇస్తుంది. బాబా అపకారులకు కూడా ఉపకారము చేసినట్లుగా మీరు కూడా మీ ఎదురుగా ఎటువంటి ఆత్మ ఉన్నాగానీ మీ దయావృత్తి ద్వారా, శుభభావన ద్వారా వారిని పరివర్తన చెయ్యండి.
4. ఇతరుల బలహీనతలను వర్ణించకండి, వాటిని స్వయములో అలవాటు చేసుకోకండి. ఎవరైనా ఇతరుల బలహీనతలను మీకు వినిపించినట్లయితే శుభభావనతో వాటిని పక్కన పెట్టేయండి. గడిచిపోయిన విషయాన్ని దయాహృదయులై ఇముడ్చుకోండి.
5. ఒకవేళ ఎవరైనా తప్పు పని చేస్తున్నారు, అది తప్పు అని మీకు తెలుసు, ఆ సమయములో ఇముడ్చుకునే శక్తిని ఉపయోగించండి. ఇతరులకు శ్రేష్ఠ భావనతో సహయోగమును ఇవ్వండి. పొరపాటును నోట్ చెయ్యకుండా, వారికి సహయోగమనే నోట్(కానుక)ను ఇవ్వండి. అప్పుడిక మరొకసారి పొరపాటు చెయ్యరు.
6. ఏ ఆత్మల బలహీన సంస్కారాలనైనా చూస్తూ ఆ ఆత్మ పట్ల అశుభమైన మరియు వ్యర్థమైన ఆలోచనలను ఆలోచించకండి. బలహీన ఆత్మకు కూడా సదా ఉల్లాస-ఉత్సాహాలనే రెక్కలను ఇచ్చి శక్తిశాలీగా తయారుచేసి ఎగిరింపచెయ్యాలి. ఎవరి పట్లా ద్వేషదృష్టిని ఉంచకూడదు.
7. లోక సంగ్రహణార్థము ఏ విషయములోనైనా ఏదైనా శ్రీమతము లభించినప్పుడు ఆ సమయములో మీ మతమును నడిపించవద్దు. నేను కరెక్ట్ అని మిమ్మల్ని మీరు నిరూపించుకోవద్దు. ఒకవేళ మీరు రైట్ అయినాగానీ శ్రీమతముపై అటెన్షన్ పెట్టవలసి ఉంటుంది ఎందుకంటే సత్యతయే మహానత మరియు ఎవరైతే మహానుభావులుగా ఉంటారో వారు వంగుతారు కనుక ఎప్పుడూ ఎందుకు, ఎందుకులలోకి వెళ్ళకుండా ఫుల్‌స్టాప్ పెట్టెయ్యండి అనగా స్వయమును మలచుకోండి. ఒకరు చెప్పటము-ఇతరులు ఒప్పుకోవటము ఉన్నట్లయితే అనేకులకు సుఖమును ఇచ్చేందుకు నిమిత్తులుగా అవుతారు.
8. సంగఠన అనే కోటను దృఢంగా తయారుచేసేందుకు ఒకవేళ ఇతరుల గురించి ఎవరైనా ఏదైనా మాట్లాడినట్లయితే వారు మౌనముగా ఉండాలి. ఇతరులను మార్చేందుకు సహనము చెయ్యవలసి ఉంటుంది. బ్రహ్మాబాబాకు ఇంత పెద్ద అథారిటీ ఉన్నాగానీ, వారు కూడా అవమానమును సహించవలసి వచ్చింది. చిన్న-చిన్న పిల్లల నుండి కూడా విన్నారు, అజ్ఞానుల నుండి కూడా విన్నారు. బాబానే అన్నింటినీ సహనం చేసి పరివర్తన చేసారు కనుక ఫాలో ఫాదర్.
9. సంగఠనలో ప్రతి ఒక్కరి సలహాకు గౌరవమును ఇవ్వాలి. ఇదెలా అవుతుంది, ఇది అవ్వదు - ఇలా కట్ చెయ్యటము కూడా అవమానించటము. దీనికి బదులుగా ఇలా చెప్పండి - సరే, చాలా మంచిది, దీనిని గురించి ఆలోచిస్తాము. ఇలా వారికి గౌరవమును ఇచ్చినట్లయితే వారు సహయోగులుగా అయిపోతారు.

10. ఒకవేళ ఎవరైనా డిస్‌యూనిటీ(అనైక్యత)తో కూడిన కార్యము చేసినట్లయితే మీరు యూనిటీలో ఉండండి. ఇతరులను చూడకండి. మీరు యూనిటీలో ఉన్నట్లయితే ఇతరులు స్వతహాగానే వచ్చేస్తారు. ప్రతి మాటలో, ప్రతి సంకల్పములో, ప్రతి మాటలో మరియు కర్మలో సదా పరస్పరములో యూనిటీ కనిపించాలి. బ్రాహ్మణులు అంటేనే యూనిటీ.

11.ఎదుర్కొనే శక్తిని బ్రాహ్మణ పరివారములో ఉపయోగించవద్దు. దానిని మాయను ఎదిరించటములో ఉపయోగించాలి. పరివారములో ఎదుర్కొనే శక్తిని ఉపయోగించినట్లయితే సంగఠన ఏకమతంగా ఉండదు కనుక ఒకరు చెప్పటము, ఇతరులు దానిని స్వీకరించటము. ఒకవేళ ఏదైనా విషయము నచ్చకపోయినా కూడా దానిని కట్ చెయ్యవద్దు, గౌరవించాలి.

12. పరస్పరములో బ్రాహ్మణుల భాష అవ్యక్తభావముతో కూడుకున్నదై ఉండాలి. ఎవరి పొరపాటునూ సంకల్పములో కూడా స్వీకరించకూడదు, ఇతరులూ స్వీకరించేటట్లు చెయ్యకూడదు. విశేషమైన అనుభవాలను సంగఠనలో పరస్పరం పంచుకోవాలి.

13. సంగఠనను కలిపేందుకు దారము నమ్మకము, విశ్వాసము. ఎవరైనా ఏదైనా చేసినా, తప్పే చేసారనుకోండి కానీ దానికి తప్పకుండా ఏదో భావార్థము ఉండి ఉంటుంది. వారి సంస్కారాలను దయాహృదయము కల దృష్టితో చూస్తూ వారిపై కూడా కళ్యాణ భావనను ఉంచుకుంటూ నడవాలి. గత సంస్కారాలను ఎప్పుడూ వర్తమాన సమయముతో పోల్చకూడదు.

14. ఇతరుల తప్పును తమ తప్పుగా భావించటము- ఇదే సంగఠనను దృఢంగా ఉంచటమంటే. ఇతరులపై నమ్మకము ఉన్నప్పుడే ఇది జరుగుతుంది. పరివర్తన చేసే నమ్మకము లేక కళ్యాణము చేసే నమ్మకమును ఉంచండి.

15. సంగఠనలో వస్తూ సర్వాత్మల పట్ల సదా దయాభావము మరియు కృపాదృష్టిని ఉంచండి. ఈ విధి ద్వారా అపోజిషన్‌వారు కూడా తమ పొజిషన్‌లో ఉంటారు. విరోధీ ఆత్మ కూడా ఈ విధితో హృదయానికి హత్తుకునేవారుగా అవుతారు.

16. ఏ శత్రువూ యుద్ధము చెయ్యలేనట్లుగా ఏ విధముగా స్థూలమైన కోటను దృఢంగా తయారుచేస్తారో, అదే విధంగా సంగఠన అనేది ముఖ్యమైన కోట, ఇందులో ఎంత దృఢంగా అవ్వాలంటే ఏ వికారమూ శత్రువు రూపముతో యుద్ధము చెయ్యలేకపోవాలి. ఒకవేళ ఏ శత్రువైనా యుద్ధము చేసినట్లయితే తప్పకుండా కోట దృఢత్వములో లోపమున్నట్లు.

17. సంగఠన రూపీ కోటను దృఢంగా ఉంచేందుకు మూడు విషయాల ఆవశ్యకత ఉంది. - 1.స్నేహము, 2.స్వచ్ఛత 3.ఆత్మికత. ఒకవేళ ఈ మూడు విషయాలు దృఢంగా ఉన్నట్లయితే ఎప్పుడూ ఎవరి యుద్ధమూ ఉండదు. ఒకవేళ ఎక్కడైనా, ఎవరైనా యుద్ధము చేసినట్లయితే అందుకు కారణము ఈ మూడింటిలో ఏదో ఒక లోపము ఉన్నట్లు కనుక ప్రతి ఒక్క స్థానములో ఈ మూడింటిని చాలా కృషి చేసి అయినా తీసుకురావాలి.

18. స్థూలంగా వాయుమండలమును శుద్ధంగా చేసేందుకు ఎయిర్‌ఫ్రెష్ చేస్తారు, అదే విధంగా ఈ విషయాల ప్రెషర్ పెట్టాలి. ఇప్పటి వరకు స్నేహము మరియు స్వచ్ఛతతో ప్రభావితమౌతారు కానీ ముఖ్యమైన విషయము ఆత్మికత. కనుక పరస్పరములో ఈ మూడు విషయాలను ఒకరికొకరు ఇచ్చుకుంటూ అటెన్షన్‌ను కలిగించే ఆవశ్యకత ఉంది.